రంగనాథస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

మంత్రి దామోదర రాజ నర్సింహ

అందోల్, మే 26 : అందోల్‌లో రంగనాథస్వామి దేవాలయ అభివృద్ధికి కృషిచేస్తానని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆదివారం ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిని ఆలయ నిర్వాహకులు, పురోహితులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేసి సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి తమవంతుగా కృషిచేస్తానన్నారు. మంత్రి వెంట రాష్ట్ర మార్కుఫెడ్ డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, రంగ సురేశ్, హరికృష్ణగౌడ్, నాయకులు ప్రదీప్‌గౌడ్, రామకృష్ణ, ఆలయ పూజారి శ్యామ్ పంతులు, తది తరులు ఉన్నారు.

ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

స్కూల్ యూనిఫామ్ త్వరగా అందించాలి

సదాశివపేట, మే 26 : ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలబాలికలకు స్కూల్ యూనిఫామ్ త్వరగా అందించాలని డీఆర్డీవో జంగారెడ్డి డ్వాక్రా సంఘాల సభ్యులకు సూచించారు. ఆదివారం మండల పరిధిలోని ఆత్మ కూర్‌లో స్వశక్తి కుట్టు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్ కుట్టే బాధ్యత అప్పగించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థుల యూనిఫామ్‌ను డ్వాక్రా సంఘాల సభ్యుల ద్వారా కుట్టి అందజేస్తామన్నారు. మండలంలోని 45 పాఠశాలలో 3,497 మంది విద్యార్థులకు యూనిఫామ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. జూన్ 5వ తేదీలోగా స్కూల్ యూనిఫామ్స్ సిద్ధంకావాలని, సకాలంలో యూనిఫామ్‌లు కుట్టించి పాఠశాలలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం శ్రీనివాస్, ఏపీఎం నర్సింహులు, క్లస్టర్ అధికారి రవి, కేంద్రం నిర్వాహకులు సత్యమ్మ, రాణి, డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్డీవో జంగారెడ్డి

నల్ల పోచమ్మ ఆలయంలో భక్తుల సందడి

దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

మనూరు, మే 25 : మండల పరిధిలోని బోరంచ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఏడు వారాల జాతరలో భాగంగా ఆదివారం భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ఆదివారం కావడంతో ఉదయం నుంచి సాయంత్రం ఆలాయానికి భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాల ఊరేగింపు, శివ సత్తుల పునకాల మధ్య మొక్కులు చెలించుకున్నారు. కోరిన కోరికలు తీర్చే తల్లి నల్ల పోచమ్మ అమ్మవారు అని భక్తుల ప్రగాఢ నమ్మకం. అందుకే ఏడు వారల జాతరలో ప్రతి గురు, ఆదివారాల్లో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకుంటారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కట్టు దిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కొత్తపల్లిలో మల్లికార్జునస్వామి జాతర

గుమ్మడిదల, మే 26 : మండలంలోని కొత్తపల్లిలో మల్లికార్జునస్వామి ఉత్సవాలు ఘనం గా ప్రారంభమయ్యాయి. ఆదివారం కొత్తపల్లి గ్రామశివారులో ఉన్న మల్లికార్జున స్వామి (మల్లన్నస్వామి) జాతర ఆలేటి జగన్‌మోహన్‌రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మూడురోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నారు. ఆదివారం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఉత్సవమూర్తులతో కలిసి గంగకు వెళ్లారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సోమవారం ఉదయం నుంచి ఉత్సవాలు, ప్రత్యేక పూజలను నిర్వహించనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ జిల్లా యువనాయకుడు సంతోష్‌రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఆలేటి నవీ నాశ్రీనివాస్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరామర్శ

కల్హేర్, మే 26 : రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబ సభ్యులను నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. కల్హేర్ మండల పరిధిలోని మీర్ఖాన్‌పేట్ గ్రామానికి చెందిన నాగయ్య కుమారుడు శేఖర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. పరామర్శించిన వారిలో మండలాధ్యక్షుడు రామ్‌సింగ్, ఎంపీటీసీ అంజయ్య సాగర్, మాజీ సర్పంచ్‌లు యాకుబ్, గోపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఉల్గెరాలో ఘనంగా బీరప్పస్వామి బోనాలు

రాయికోడ్, మే 26 : మండల పరిధిలోని ఉల్గెరా గ్రామంలో బీరప్పస్వామి జాతర సందర్భంగా ఆదివారం గ్రామ కురుమ సంఘం సభ్యులు ఘనంగా బోనాలను తీశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామ పురవీధుల గుండా డోలు చప్పులతో పోతురాజుల విన్యాసాలతో గ్రామ శివారులో ఉన్న బీరప్పస్వామి దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు. సోమవారం స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎఎస్సై ఇక్బల్, సిబ్బంది గౌస్‌లతో బందోబస్తు నిర్వహించారు.

కురుమ సంఘం ఆధ్వర్యంలో బోనాలు తీస్తున్న మహిళలు

మంజీరానదిలో మునిగి ఇద్దరు యువకులు మృతి

అఫ్రోజ్, అఫ్రాఫ్ (ఫైల్)

సంగారెడ్డి మే 26 : మంజీరాలో మునిగి బావ, బావమర్ధి మృతి చెందిన సంఘటన ఆదివారం సంగారెడ్డి మండలంలో చోటు చేసుకుంది. సంగారెడ్డి పట్టణానికి చెందిన మహ్మద్ అఫ్రోజ్(16), ఇస్మాయిల్‌ఖాన్‌పేటకు చెందిన మహ్మద్ అఫ్రోఫ్ ఇద్దరు బంధువులు. వరుసకు బావ,బావమర్ధులు. వేసవి సెలవులు కావడంతో ఇద్దరు ఆదివారం మధ్యాహ్నం మంజీరా డ్యామ్‌కు వెళ్లారు. డ్యామ్ దిగువభాగంలో ఆఫ్రోజ్, ఆఫ్రోఫ్ ఈతకొట్టేందుకు ప్రయత్నించగా, ప్రమాదవశాత్తు ఇద్దరు నీటిలో మునిగిపోయారు. గట్టు మీద ఉన్నవారు ఇద్దరిని కాపాడేందుకు ప్రయత్నించినా అప్పటికే ఇద్దరు నీటిలో మునిగి మృతిచెందారు. ఇద్దరు యువకులు మృతి చెందిన విషయం అక్కడే ఉన్న కొంత మంది పోలీసులకు తెలియజేశారు. తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు మృతదేహాలను చూసి కన్నీరుమున్నీరయ్యారు.

చెరువు మట్టి.. చేనుకు పుష్టి

- చెరువు మట్టితో అధిక లాభాలు
- భూసారం పెంపునకు చెరువు మట్టి దోహదం
- రైతులు వినియోగించుకోవాలని అధికారుల సలహాలు

ముసిపల్లి/మద్దూరు(ధూళిమిట్ట), మే 26 : గతంలో వేసవి వచ్చిందంటే గ్రామాల్లో బండెనక బండి కట్టి సమీప చెరువుల నుంచి పూడిక మట్టిని రైతులు పొలాలకు తరలించే వారు. సారవంతమైన ఆమట్టిని వినియోగించి నాణ్యమైన పంట దిగుబడులు సాధించే వారు. ఎరువుల వినియోగం తగ్గి పెట్టుబడులు తక్కువ ఉండేవి. చీడపీడలు అంతగా ఆశించేవి కావు. రాను.. రాను రైతులకు ఎడ్ల బండ్లు కరువయ్యాయి. రసాయనిక ఎరువుల వ్యవసాయం ముందడగు వేసింది. ఎరువులను వినియోగించే పంటలను పండించడానికి రైతాంగం అలవాటు పడింది. రైతులు చెరువు మట్టి పొల్లాలకు తరలించే క్రమంలో రైతులు బిజీ..బిజీగా మారిపోయారు. ఈ సందర్భంగా చెరువు మట్టి ప్రయోజనాలపై 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం.. ప్రస్తుతం వ్యవసాయం రసాయనాలమయమైంది. రైతులు మోతాదుకు మించి బస్తాల కొద్దీ రసాయనాలను గుమ్మరించడం అలవాటైంది. ఒకరిని చూసి మరొకరు ఈ విధానాన్నే అనుసరిస్తున్నారు. దీంతో భూము లు నిస్సారమవుతున్నాయి. ఇలాంటి భూము ల్లో ఇంకా రసాయనాల వాడకం భయంకరంగా పెరిగిపోతుంది. ఈ విధానాలతో మనిషికి ఆరోగ్యంతో పాటు భూమికి పోషక సామర్థ్యం చేసేందుకు ఒండ్రు మట్టిని వాడడమే ఏకైక మార్గమని వ్యవసాయ అధికా రులు రైతులకు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నారు.

చెరువే.. ఆదెరువు

గ్రామాల్లో చెరువుకున్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. చెరువు ఆధారంగానే ఊరు.. ఊరంతా బతికేది. చెరువుల్లో పూడిక పేరుకు పోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయింది. ఆశించిన స్థాయిలో నీరు నిల్వలేక బావుల్లోను నీళ్లు తగ్గాయి. చెరువు మట్టితో ఎన్నో ప్రయోజనాలున్నాయి. రసాయనిక ఎరువులను మించిన పోషకాలు చెరువు మట్టి వినియోగం ద్వారా పంటలు సమృద్ధిగా పండుతాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు.

ఎరువుల ఖర్చు లేకుండానే..

యాసంగిలో పంటలు చేతికి అందగానే వేసవిలో సాగు నేలల్ని సారవంతం చేసుకునే పనిలో రైతులు నిమగ్నమవుతారు. పూర్వకాలం నుంచి కొన్ని గ్రామాల్లోని చెరువుల్ని తప్పకుండా అలానే ఉంచారు. ఇలాంటి చెరువులు తప్పినప్పుడు వచ్చే ఒండ్రు మట్టిని ఉపయోగించి ఎలాంటి ఎరువుల ఖర్చు లేకుండానే నాణ్యమైన,ఆరోగ్యకరమైన పంటలు పండించుకోవచ్చు. ఈ మట్టిని వాడిన భూములు ఆరోగ్యవంతంగా మారతాయి. వీటికి పోషకాలు పెంపోందించబడి కొత్త ఊపిరి వస్తుంది. ముఖ్యంగా చేపలు, రొయ్యలను సాగు చేస్తు న్న చెరువుల్లో మట్టిని పొలాలకు ఆసలు వినియోగించారాదు. అలాంటి చెరువులు కాకుం డా మంచినీటి సాగునీటి, వాడుకనీటి చెరువులు, గుంతల్లోని ఒండ్రుమట్టిని పొలాల్లో వేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ముసిపల్లి : పొలాలకు తరలిస్తున్న చెరువు మట్టి

ఒండ్రు మట్టితో బహుళ ప్రయోజనాలు

- ఒండ్రు మట్టి వేసిన పొలాల్లో చీడపీడలు పంటలకు ఆశించకుండా మిత్ర సూక్ష్మజీవులు చేరి, పంటలకు మేలు చేకూరుస్తాయి.
- సాగునేల నల్లబారుతుంది.
- ఈ మట్టిని సేంద్రియ ఎరువుల తయారీలో పంటలకు ఉపకరిస్తుంది.
- చెరువుల్లోకి వరద రావడం వల్ల ఎగువ నుంచి కొట్టుకొచ్చి చేరే ఒండ్రు మట్టి సార వంతంగా ఉండి పోషకాలు ఎక్కువగా ఉంటాయి.
- ఎకరానికి పది ట్రాక్టర్లు ఒండ్రు మట్టిని పొలాల్లో వేసుకోవచ్చు.
- పంటలు సాగు చేయక ముందే మట్టిని వేసి కలియదున్ని సాగు చేసేందుకు సిద్ధంగా ఉండాలి.
- పండ్లు, కూరగాయల తోటల పంటలకు ఒండ్రు మట్టి బాగా మేలు చేస్తుంది.
- సేంద్రియ ఎరువు పేడ కూడా వెంటనే పంటలకు ఉపయోగపడదు. మరుసటి ఏడాదికి గానీ దాని పోషకాలు మొక్కలకు అందుతాయి.
- ఒండ్రుమట్టి మాత్రం అదే ఏడాది మొక్కలకు పోషకాలు అందిస్తుంది.
- చెరువు మట్టి వేసిన పొలాలు తేమను నిల్వ ఉంచుకుంటాయి.
- రోగనిరోధక శక్తి పెరగడంతో చీడపీడల భారీ నుంచి పంటలు రక్షించబడతాయి.
- ఒక్కసారి ఒండ్రుమట్టిని పొలాల్లో వేస్తే నాలుగేండ్ల వరకు పంటలకు పుష్కలంగా పోషకాలు అందుతాయి. ఒండ్రుమట్టితో అన్ని ప్రయోజనాలు ఉన్నా రైతులకు ఈ విషయం గురించి తెలియక రసాయనిక ఎరువులు వాడడంతో పంటల దిగుబడి అంతంతగానే ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్‌కాకతీయ ద్వారా వివిధ ప్రయోజనాలు కలుగుతున్నాయి. ఒండ్రుమట్టిని రైతులు పొలాలకు తరలించడంలో పోటీపడుతున్నారు. గ్రామాల్లో చెరువుల లోతును పెంచి నీటినిల్వ సామర్థాన్ని పెంచేందుకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్‌కాకతీయ పథకం అమలు చేసింది. దీంతో గ్రామాల్లోని చెరువులు నీళ్లతో నిండు కుండలాగా దర్శనమిస్తున్నాయి.

ఒండ్రుమట్టిని వినియోగించే విధానమిది ..

- కొన్ని చెరువుల్లో క్షారగుణం కలిగిన మట్టి ఉంటే దానిని పొలాల్లోకి వాడితే పంటలు పండవు.
- చెరువులో మట్టిని ముందుగా దగ్గరలోని వ్యవసాయాధికారికి పంపించి భూసార పరీక్షలు చేయించడం మంచిది.
- చెరువుల్లో మూడు అడుగుల లోతు వరకే మట్టిని వాడుకోవాలి.
- పైపైన ఉండే మట్టిలోనే పూర్తి స్థాయిలో పోషకాలు ఉంటాయి.
- మూడు అడుగుల లోతు ఉంటే ఎక్కువ ఉండే మట్టిని పొలాల్లో వాడినా ప్రయోజనం లేనట్లే.

పూడికతీతతో చెరువుల రక్షణ

- పూడిక తీసిన చెరువులు, కుంటల నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతోపాటు, పరిసర ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతుంది.
- చెరువుల ఆయకట్టు ప్రాంతాల్లోని పంటల సాగుకు కావాల్సిన నీరు అందించవచ్చు.
- చెరువుల్లో పెరిగిన చెట్లను నరికి వేయడం వల్ల ప్రత్యక్షంగా వెంటనే రైతులకు,వ్యవసాయ కూలీలకు ప్రయోజనాలు చేకురుతాయి.
- చెరువుల్లో నీటి సామర్థ్యం వల్ల చేపల పెంపకానికి అనువుగా ఉండి గ్రామస్తులకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉన్నది.
- వేసవిలో చెరువులు, కుంటలు ఎండిపోవడం వల్ల పశువులు, గొర్రెలు, మేకలు వంటివి తాగునీరు దొరకక వాటి ఉత్పాదకత తగ్గిపోతుంది.

పొలాలలో రైతులు చల్లుకున్న నల్ల మట్టి

- చెరువుల పూడిక తీత వల్ల వీటిని కొంత వరకు అధికమించే అవకాశం ఉంటుంది. చెరువు మీద ఆధారపడే పలు కులవృత్తులు(రజకులు, కుమ్మరులు, గొర్ల పెంపకందారులు) వలస బాట పట్టకుండా స్వగ్రామంలోనే జీవనం కొనసాగించడానికి ఉపా ధి అవకాశాలు మెరుగుపడతాయి.
- వేసవిలో నీటి ఎద్దడి సమస్య ఉండదు.

ఒండ్రుమట్టితో మేలు..

ఒండ్రుమట్టితో లాభాలు సాధించవచ్చు. రైతులు పొలాల్లో పంటలు పండించే రెండు, మూడు నెలల ముందుగానే పొలాల్లో ఒండ్రుమట్టిని వేయించాలి. ఒండ్రుమట్టిపై మండలంలోని రైతులకు అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహించాం. ఒండ్రుమట్టితో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. ప్రతి రైతు అందుబాటులో ఉన్న ఒండ్రుమట్టిని అధికారుల అనుమతులతో పొలాల్లో వేసుకోవాలి.

-శివకుమార్,
మండల వ్యవసాయాధికారి, ముసిపల్లి

భూసారం పెరుగుతుంది..

రసాయనిక ఎరువుల వినియోగం వల్ల భూ సా రం తగ్గిపోతుంది. సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నా మార్పు రావడం లేదు. ప్రస్తుతం గ్రామాల్లో చెరువుల పూడిక తీత పనులు సాగుతున్నాయి. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. చెరువు మట్టి ని తీసుకెళ్లి తమ పొలాల్లో చల్లుకోవాలి. పంట పొలాల్లో నల్లమట్టిని వేస్తే భూముల్లో భూసారం పెరిగి పంట దిగుబడులు పెరుగుతాయి.

-బూరెల రామకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారి, మద్దూరు

సిద్ధి వినాయకుడికి భక్తుల పూజలు

న్యాల్‌కల్, మే 26 : మండలంలోని రేజింతల్ గ్రామ శివారులో స్వయంభూగా వెలిసిన శ్రీసిద్ధివినాయక ఆలయంలో భక్తుల దర్శనాలతో సందడిగా మారింది. సంకష్ట హరచతుర్థి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం నుంచే ఆలయ పూజరులు స్వామి వారికి అభిషేకం, హారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. మన రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అలయ ట్రస్టు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ అవరణలో హోమాన్ని చేపట్టిన అనంతరం అర్చకులు శాస్త్రోక్తంగా బుద్ధి, సిద్ధిలతో సిద్ధివినాయక స్వామివారికి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కల్యాణ అనంతరం మహిళలు స్వామివారితో పాటు సిద్ధి, బుద్ధి అమ్మవార్లకు ఒడిబియ్యాన్ని కట్న కానుకలను సమర్పించి దర్శించుకున్నారు. అలాగే మండలంలోని హద్నూర్‌లోని వర సిద్ధి వినాయక, చీకూర్తి గ్రామంలోని సిద్ధి వినాయక ఆలయాల్లో కూడా సంకష్టహర చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు తరలి వచ్చి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయాల కమిటీ సభ్యులతో పాటు ఆయా ఆలయాల్లో పలువురు దాతలు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

కొలువుదీరిన రేజింతల్ సిద్ధి వినాయక ఆలయంలో స్వామివారు

విద్యుత్ శాఖ పేరుతో వచ్చే అపరిచిత కాల్స్ నమ్మొద్దు

అందోల్, మే 26 : విద్యుత్ శాఖ నుంచి ఫోన్ చేస్తున్నామంటూ ఇటీవల కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు నిరుద్యోగులకు ఫోన్లు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నరని, అలాంటి ఫోన్ కాల్స్‌కు ఎవరూ స్పందించవద్దని జోగిపేట ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ సూచించారు. నిరుద్యోగ యువకులను లక్ష్యంగా చేసుకుని నెలకు రూ. 30 వేల జీతంతో కంప్యూటర్ ఉద్యోగం ఉన్నదని చెప్పి అప్లికేషన్ ఫీ కోసం రూ. 1400 చెల్లించాలంటూ అడుగుతున్నట్లు మా దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి ఫోన్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

చెరువుల పరిరక్షణకు కృషిచేద్దాం..

తెల్లాపూర్ మేళ్ల చెరువు పరిసరాల్లో స్వచ్ఛసర్వేక్షణ్

రామచంద్రాపురం, మే 26 : చెరువులను పరిరక్షించుకొని భూగర్భజలాలను కాపాడుకోవాలని తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, టీనా అధ్యక్షుడు ఈశ్వరిగారి రమణ అన్నారు. తెల్లాపూర్‌లోని మేళ్ల చెరువు పరిసరాల్లో తెల్లాపూర్ మున్సిపాలిటీ, నైబర్ హుడ్ అసోసియేషన్ సంయుక్తంగా స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గేటెడ్ కమ్యూనిటీ వాసులు, గ్రామస్తులు, మున్సిపల్ సిబ్బంది పెద్ద ఎత్తున్న పాల్గొని చెరువు పరిసరాల్లో చెత్తాచెదారాన్ని తొలిగించి శుభ్రం చేశారు. అనంతరం పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి చెత్తను చెరువు పరిసరాల్లో వేయవద్దని చెత్త సేకరణ ఆటోవాళ్లకే ఇవ్వాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సంగారెడ్డి మాట్లాడుతూ చెరువుల పరిసరాలు, రోడ్లు, కాలనీల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తను వేసి పరిసరాలను అపరిశుభ్రంగా మార్చవద్దన్ని సూచించారు. పారిశుధ్య సమస్యల పరిష్కారానికి స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. చెరువుల పరిరక్షణకు దశల వారీగా ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం టీనా అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ చెరువుల పరిరక్షణ కోసం నైబర్‌హుడ్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రతి ఆదివారం పరిసరాల శుభ్రతకు స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు కూడా పూర్తి అవగాహనతో పరిసరాల శుభ్రతకు పాటుపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మేళ్ల చెరువు పరిసరాల్లో చెత్తాచెదారాన్ని తొలిగిస్తున్న మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, టీనా అధ్యక్షుడు రమణ, తదితరులు

చెక్‌డ్యాంలో పడి బాలుడు మృతి

గుమ్మడిదల,మే 26 : ప్రమాదవశాత్తు బాలుడు చెక్‌డ్యాంలో పడి మృతి చెందిన ఘటన తీవ్రవిషాదాన్ని మిగిల్చింది. మండల కేంద్రమైన గుమ్మడిదల గ్రామానికి చెందిన కొత్త స్వామి నాగమణి దంపతులకు కూతురు రజిత, కుమారుడు కొత్తవినోద్ ఉన్నారు. వీరు వ్యవసాయం చేసుకుంటూ జీవితం సాగిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు రోజుమాదిరిగానే ఆదివారం తండ్రి స్వామితో కలిసి కుమారుడు వినోద్ (10) గేదెలను మేపడానికి బ్రాహ్మణ చెరువు వెనుకన ఉన్న చెక్‌డ్యాం సమీపంలో వెళ్లారు. గేదె నీళ్లు తాగడానికి చెక్‌డ్యాంలోకి పోవడంతో ఆ గేదెను మళ్లించడానికి వెళ్లిన కొత్తవినోద్ చెక్‌డ్యాంలోకి వెళ్లారు అందులో లోతైన గొయ్యి ఉండడంతో ప్రమాదవశాత్తు బాలుడు అందులో జారిపడ్డాడు. దీనిని గమనించిన తండ్రి కొడుకును రక్షించడానికి వెళ్లాడు. లోతైన గొయ్యికావడంతో బాలుడుని రక్షించడానికి ప్రయత్నించారు. తండ్రికి కూడా ఈత రాకపోవడంతో రక్షించాలని కేకలు వేయగా చుట్టు ఉన్న వారు వచ్చి నీట మునిగిన బాలుడుని బయటకు తీశారు. అప్పటికే మృతి చెందాడు. ఈ దుర్ఘటనను చూసి కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

ఘనంగా పైలెట్ డే

సిద్ధిపేట టౌన్,మే 26 : అపర సంజీవనిగా పేరు గాంచిన 108 అంబులెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చి 18 ఏండ్లు కావస్తుందని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్దన్ అన్నారు. అందులో భాగంగా సిద్ధిపేట 108 కార్యాలయంలో ఆదివారం పైలెట్ డేను సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్, పైలెట్లు పాల్గొన్నారు.

బీసీలను మోసగిస్తున్న కాంగ్రెస్

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న బీసీ సంఘాల నేతలు

సిద్దిపేట టౌన్,మే 26 : కులగణన సామాజిక న్యాయం పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందిన కాంగ్రెస్ మరోసారి బీసీలను మోసగించేందకు సిద్ధమైందని బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ కామారెడ్డిలో నిర్వహించిన విజయభేరీ సభలో కర్ణాటక సీఎం సిద్దరామయ్య చేతుల మీదుగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ముందుకు వెళ్తే రాబోయే స్థానిక ఎన్నికలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. జూన్ 8న ఇందిరాపార్కు వద్ద జూన్ 15న కుల సంఘాలతో కలిసి సెక్రటేరియట్‌ను ముట్టిడిస్తామని హెచ్చరించారు. సామాజిక ఉద్యమ నేత శ్రీహరియాదవ్, కృష్ణ, నరేందర్, రాములు యాదవ్, సంతోశ్ గౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మోహన్ మృతిపై నిరసన

రామచంద్రాపురం, మే 26 : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ ఎంఐజీ విద్యుత్‌నగర్‌కాలనీ ఎంప్లాయీస్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ సెక్రటరీ ఎల్.మోహన్ శనివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. కాలనీ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు అజీం, డైరెక్టర్లు వ్యవహరించిన తీరుతో ఒత్తిడికి గురై గుండెపోటుతో మరణించారని ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రావు, కోశాధికారి వెంకటయ్యతో పాటు కాలనీవాసులు ఆరోపించారు. కాలనీలో సొసైటీ అధ్యక్షుడు, డైరెక్టర్లకు వ్యతిరేకంగా ర్యాలీ తీసి నిరసనలు చేశారు. వెంటనే హౌసింగ్ సొసైటీలో జరుగుతున్న అక్రమాలపై, సెక్రటరి మృతి పట్ల అధికారులు విచారణ జరిపి అధ్యక్షుడు, మిగతా డైరెక్టర్లపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు.

ర్యాలీ తీసుకున్న కాలనీవాసులు

వ్యక్తి ఆత్మహత్య

గజ్వేల్, మే 26: మద్యం తాగి ఇంటికొస్తున్న భర్తను ఎందుకు తాగి వస్తున్నావని అడగడంతో భార్యతో గొడవపడి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గజ్వేల్‌లో చోటుచేసుకుంది. సీఐ సైదా తెలిపిన వివరాల ప్రకారం.. గజ్వేల్ పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన అటకూరి నర్సింహులు(39) శనివారం మద్యంతాగి ఇంటికొచ్చి భార్యతో గొడవపడిన అతను ఇంట్లో కెళ్లి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మృతుడి కుటుంబ సభ్యులను ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి పరామర్శించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

హత్నూర, మే 26 : నీటిపై తేలియాడుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మండలకేంద్రమైన హత్నూర చాకిచెరువు వద్ద ఆదివారం చోటుచేసుకుంది. హత్నూర ఎస్సై సుభాష్ తెలిపిన వివరాలప్రకారం.. దాదాపు 35 ఏండ్ల వయస్సుగల వ్యక్తి మృతదేహం స్థానికులు గుర్తించడంతో అక్కడకువెళ్లి పరిశీలించినట్లు తెలిపారు. నీటిలోపడివుండటంతో ముఖ భాగం కొద్దిమేర కుళ్లిపోవడంతో గుర్తించని విధంగా మారిందన్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించామన్నారు.

బీరు బాటిల్‌లో బార్‌కోడ్ పేపర్